వైవీయూ వసతి గృహాల తనిఖీ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయ వసతి గృహాలను బుధవారం విద్యార్థుల అల్పాహారం తీసుకునే సమయంలో విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్పాహారం రుచి ఎలా ఉంది, రోజూ భోజనం, కూరలు రుచికరంగా ఉంటున్నాయా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం ప్రాంగణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు రికార్డులను చూశారు. విద్యార్థినులు ఉంటున్న వసతి గృహంలోనూ మెనూ గమనించారు. వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పరిశుభ్రతతో ఆహార పదార్థాలను సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. విసి వెంట వసతి గృహాల చీఫ్ వార్డెన్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ రెడ్డయ్య ఉన్నారు.

జడివాన..!

- వరి, టమోటా రైతుల ఆశలపై నీళ్లు
- మరో 4 రోజులు అల్పపీడన ప్రభావం
- ఆందోళనలో ఖరీఫ్ రైతాంగం

జిల్లాలో జడివాన కురుస్తోంది. సోమవారం తెల్లవారుజాము నుంచి మోస్తరు వర్షపాతం నమోదు కావడం, సాయంత్రం జల్లులతో కూడిన వర్షం కురవడం పరిపాటిగా మారింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన కారణంగా సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉపరితల ప్రభావం కొనసాగే అవకాశాలు ఉన్నాయనే వాతావరణశాఖ హెచ్చరిక ఆందోళన కలిగిస్తోంది. సోమవారం తెల్లవారుజాము నుంచి బుధవారం వరకు కడప జిల్లాలోని ఒంటిమిట్టలో 66.4 మి.మీ వర్షపాతం నమోదైంది. ఫలితంగా కడప జిల్లాలోని టమోటా, వరి, మొక్కజొన్న పంటలకు నీరు చేరుతోంది. ఫలితంగా జిల్లాలో వేలాది ఎకరాల్లో టమోటా దిగుబడులు మచ్చల బారిన పడడం, వరి, మొక్కజొన్న పంటలు నేలకొరగడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా వ్యాప్తంగా రబీలో విత్తనం అల్పపీడనం దాటికి కొట్టుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలో అల్పపీడనం ప్రభావం కొనసాగుతోంది. రెండ్రోజులుగా కురుస్తున్న జడి వాన కారణంగా కడప జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉప్పొంగాయి. పోలీస్, రెవెన్యూ యంత్రాంగం నదులు, వాగుల దగ్గర పోలీసులను మోహరించింది. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము, టోల్‌ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. జిల్లాలోని కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ రెవెన్యూ డివిజన్లలో 36 మండలాలు ఉన్నాయి. బద్వేల్ డివిజన్‌లో అత్యధిక వర్ష పాతం నమోదైంది. బి.కోడూరులో 29 మి.మీ, గోపవరంలో 22, వల్లూరులో 28, కమలాపురంలో 24.5, అట్లూరులో 21.8, ఎర్రగుంట్లలో 22.2, ఒంటిమిట్ట 15.మి.మీ చొప్పున అత్యధిక వర్ష పాతం నమోదైంది. రబీ సీజన్ పంటలైన బుడ్డశనగ, వేరుశనగ, మినుములు, పత్తి, సోయామీన్ పంటలకు ఉపశమనం కలిగిస్తుందని వ్యవసా యాధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్ నిరాశ కలిగించిన నేపథ్యంలో తాజాగా ఏర్పడిన అల్పపీడనం రబీ సీజన్‌కు కలిసి వచ్చే అవకాశంపై ఆశలు పెంచుకున్న నేపథ్యం నిరాశను మిగిల్చింది.

చాపాడు వద్ద నేలకొరిగిన వరి పంట

బుడ్డశనగ సాగు ప్రశ్నార్థకం!

జిల్లాలోని 26 మండలాల్లో బుడ్డశనగ సాగవుతోంది. రబీ సీజన్‌లో బుడ్డశనగ, వేరుశనగ, పత్తి, మినుములు, సోయాబీన్ వంటి ప్రధాన పంటల సాగవుతాయి. 2024-25 రబీ సీజన్‌లో నూనె గింజల ఆధారిత పంటల్లో అత్యధిక వాటా వీటిదే. గతేడాది తరహాలోనే బుడ్డశనగ 2,32,360 లక్షల ఎకరాలు, మినుము 22,915 వేల ఎకరాల్లో గణనీయంగా సాగు కానుంది. వేరుశనగ, పత్తి, సోయాబీన్ గణనీయమైన సంఖ్యలో సాగుతుండడం తెలిసిందే. ప్రతి ఏటా అక్టోబర్ ఒకటి నుంచి ఆశాజనకంగా వర్షపాతం నమోదు కావడం తెలిసిందే. రెండ్రోజుల కిందటి నుంచి బంగాళా ఖాతంలో అల్పపీడన ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ఏమేరకు ఉపకరిస్తుందో వేచిచూడాల్సి ఉంది.

వర్షంతో రైతన్నలకు నష్టం

- రబీ సీజన్‌లో వేసిన విత్తనం వర్షార్పణం
- మొక్కజొన్న రైతులు విలవిల

ప్రజాశక్తి - చాపాడు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా రెండు రోజులుగా పడుతున్న వర్షం తాకిడికి రైతులు విలవిలలాడిపోతున్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న, వరి పంట సాగు చేసిన రైతులు ప్రస్తుతం నూర్పిడి పనులు చేపడుతున్నారు. మొక్కజొన్న, వరి ధాన్యం వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. పంట పొలాలలో వాటిని ఆరబెట్టే అవకాశం లేకపోవడంతో రోడ్ల వెంబడి ఉన్న ఖాళీ ప్రదేశాల్లోకి విత్తనాలను తోలారు. ప్లాస్టిక్ పట్టలను కప్పి ఉంచి విత్తనాలు తడవకుండా నీటిని తొలగించుకుంటూ జాగ్రత్తలు పడుతున్నారు. వర్షానికి రైతులు నిద్రలేకుండా వాటికి సంరక్షణ కోసం పడుతున్న అవస్థలు వర్ణణాతీతం. ఉల్లి పంట నూర్పిడికి సిద్ధంగా ఉన్న ధరలు లేకపోవడంతో కొద్ది రోజులు ఆగి నూర్పిడి చేయాలనుకున్న రైతులకు వర్షం దెబ్బ ఘాటుగా తగులుతున్నది. వర్షానికి ఉల్లిగడ్డలు దెబ్బ తింటాయని రైతులు వాపోతున్నారు. పొట్ట దశకు వచ్చిన వరి పంట ప్రస్తుత వర్షానికి దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. బ్రహ్మసాగర్, బోరు బావులు, పెన్నా నది పరివాహ ప్రాంతాలు ముందస్తుగా సాగు చేసిన వరి పంట ప్రస్తుతం నూర్పిడి దశలో ఉంది. కేవలం చాపాడు మండల పరిధిలో 15 వేల ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేపట్టారు. ప్రస్తుతం 4వేల ఎకరాల వరకు నూర్పిడికి సిద్ధంగా ఉంది. మూడు వందల ఎకరాలలో వరి పంట నేల కొరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల ఎకరాలలో వరి పంట సాగులో ఉంది. ప్రస్తుత వర్షానికి 1500 ఎకరాల వరకు నష్టం ఉండవచ్చని అంచనా. వర్షానికి వరి పంట నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే నూర్పిడి చేసిన ధాన్యం పంట పొలాలలో ఉంది. చాపాడు మండలం అయ్యవారిపల్లి, తిమ్మాయిపల్లి, రాజువారి పేట, జీతం పల్లె గ్రామాల పరిధిలో వరి పంట నూర్పిడి పనులు చేపట్టే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మైదుకూరు వద్ద రోడ్డుపై ఆరబెట్టిన మొక్కజొన్న విత్తనాలు

రబీ సాగుకు తీవ్ర నష్టం..

రబీ పంటకాలం ప్రారంభం కావడంతో పది రోజులుగా మినుము, జొన్న, సొద్ద, వేరుశనగ, మొక్కజొన్న పంటలను రైతులు అధికంగా సాగు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాల వరకు ఆరుతడి పంటలను రైతులు సాగు చేపట్టారు. మైదుకూరు నియోజకవర్గ పరిధిలో వారం రోజులుగా పడినటువంటి వర్షానికి విత్తిన విత్తనం మొలక రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టం చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాస్త ముందుగా సాగు చేపట్టిన రైతులు పది రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో రెండవ దఫా సాగు చేపట్టారు. ప్రస్తుతం తిరిగి అధిక వర్షానికి విత్తనం మొలకెత్తే పరిస్థితి కనిపించడం లేదు. ఎకరాకు రూ. 30 నుంచి 40 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని ఇది పూర్తిగా నష్టమని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం రబీలో పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

వర్షంతో నష్టం..

ప్రస్తుతం తుపాన్ వల్ల నూర్పిడికి సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగింది. నాలుగు నెలలపాటు ఎంతో కష్టపడి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయంలో వర్షం దెబ్బకు ధాన్యం నీటి పాలవుతుంది. వరి పంట నేలకొరుగుతుండడంతో దాన్యం దెబ్బతినడమే కాకుండా నూర్పిడి చేసేందుకు అధిక ఖర్చవుతుంది. అధికారులు పంట పొలాలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

- వీరారెడ్డి, రైతు, అయ్యవారిపల్లె.

మొక్కజొన్న కాపాడుకునేందుకు అవస్థలు

మొక్కజొన్న నూర్పిడి చేసి అమ్ముకునే సమయంలో వర్షం రావడంతో ఇబ్బందులు పడుతున్నాం. రెండు రోజులుగా మొక్కజొన్న విత్తనాలను రోడ్లపై కుప్పలుగా పోసి వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నాం. మంగళవారం రాత్రి నుంచి వర్షం ఆగకుండా పడడంతో ప్లాస్టిక్ పట్టలతో విత్తనాలపై కప్పి ఉంచాం. ప్రభుత్వ ఆధ్వర్యంలో గిట్టుబాటు ధరకు మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేయాలి.

- సుబ్బారావు, రైతు గొల్లపల్లె.

ఉత్సలవరం వద్ద వర్షానికి దెబ్బతిని మెలకెత్తని మినుము

గ్రామ సభలో నకిలీ ఓట్లపై మండిపాటు

ప్రజాశక్తి - గోపవరం : బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో నకిలీ ఓట్లపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ఉపఎన్నికల అధికారి ఉదయ భాస్కర్ రాజు హాజరై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సర్పంచ్ జయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సూచన మేరకు ఊర్లో దండోరా వేయించి గ్రామసభ నిర్వహించామని, కొంతమంది వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం పక్క మండలాలు, పక్క నియోజకవర్గాలకు చెందిన వ్యక్తుల పేర్లను తమ గ్రామ ఓటర్ జాబితాలో చేర్చే కుట్ర చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి చర్యలు గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. 2009లో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొని రెండు గ్రామాల మధ్య గొడవలు వచ్చాయని పేర్కొన్నారు. అప్పట్లో గ్రామ ప్రజలపై కేసులు నమోదు అయ్యాయని, మళ్లీ అలాంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. స్పందించిన ఉపఎన్నికల అధికారి నకిలీ ఓట్లపై సమగ్ర విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, బద్వేల్ జడ్‌పిటిసి చిన్న పోలిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బీరం పెంచల్ రెడ్డితో పాటు పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్ : భారీ వర్షాలు, నదీ ప్రవాహం పెరుగుదల, పిడుగుల పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజులుగా కడప జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలలో వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసు సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప, బయటకు వెళ్లవద్దని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ఉండాలి : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప : జిల్లాల ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఎస్ఇ ఎస్. రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై స్పందన కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని పలు భద్రతా సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాలు, గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో, లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదన్నారు. ఇంట్లో తడిగా ఉన్న స్విచ్ బోర్డులను చేతులతో తాకకుండా, పొడిగా ఉన్న కట్టె పుల్ల, ప్లాస్టిక్ లేదా ఇన్సులేటెడ్ వస్తువుల ద్వారా స్విచ్‌లను ఆన్/ఆఫ్ చేయాలి అని సూచించారు. రైతులు తమ విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ లైన్లు తెగి పడిన, స్తంభాలు విరిగి పడిన ఘటనలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థిపై దాడి చేసిన

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

- విద్యార్థి, యువజన సంఘాల నాయకుల డిమాండ్
- డిఇఒకు వినతి పత్రం సమర్పణ

ప్రజాశక్తి - కడప అర్బన్

బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సుశాంత్‌ను రక్త గాయాలు అయ్యేలా ప్లాస్టిక్ పైపుతో కొట్టిన తెలుగు ఉపాధ్యాయుడు నారాయణస్వామిని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డిఇఒ షంషుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులను చేయాల్సిన ఉపాధ్యాయులే రక్తం వచ్చేలాగా కొట్టడం చాలా దారుణమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నడవడికలు నేర్పే ఉపాధ్యాయులు వారి పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న సంఘటనలు జిల్లాలో రోజు రోజుకూ అధికమవుతున్నాయని తెలిపారు. విద్యార్థులపై దాడి చేసిన ఉపాధ్యాయులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నాయని పేర్కొన్నారు. చేసుకుంటున్నాయని విమర్శించారు. విద్యార్థిని రక్త గాయాలు అయ్యేలా కొట్టిన ఉపాధ్యాయుడిపై విద్యా ర్థులతో కలిసి ఆందోళన చేస్తే ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి విద్యార్థి పక్షాన నిలబడి విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేసిన నాయకులపై పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నరసిం హారెడ్డి, తోటి ఉపాధ్యాయులు వీర నారాయణ, ప్రభాకర్, ఉపాధ్యాయుడు నారాయణ స్వామి పోలీసు కేసు పెట్టడం సిగ్గు చేటు అన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించి విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిని, అందుకు సహకరించిన తోటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, ఎఐఎస్‌బి రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, పిఆర్ ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఆర్ ఎమ్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్ రాజా, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎఐఎస్‌బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

డిఇఒకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జడ్జి

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప

క్రమశిక్షణతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. బుధ వారం కడప నగరం చిన్నచౌక్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)ను జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా టీచర్ల కొరత, భవన రిపేర్లు, ఐదేళ్ల నుంచి కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వడం లేదని, సిసి కెమెరాలు పనిచేయడం లేదని, ఆర్ఒ ప్లాంట్ లేదని విద్యార్థినులు జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జడ్జి ఈ విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాను అని చెప్పారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్స్, నీటి సదుపాయాలు, వారికి అందుతున్న భోజనం సదుపాయాలను, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం, పోక్సో చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, వార్డెన్, ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు పాల్గొన్నారు. **పేద పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలి..** నిరుపేద పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్‌లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి అన్నారు. బుధవారం ఆయన ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న నిరుపేద పిల్లల ఆధార్ ప్రోగ్రెస్ కోసం కడప నగరం మోచంపేటలోని ఆధార్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆధార్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డుకు పట్టే సమయం, ఆధార్‌లో ఏమైనా సమస్యలు వస్తే తిరిగి ఎలా చేయించుకోవాలని మొదలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్ లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా ముందుకెళ్దాం : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్ : అకడమిక్ పరిశోధనలపరంగా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖల విభాగాధిపతులు, సహచర అధ్యాపకులు క్రియాశీలకంగా వ్యవహరించాలని వైవీయూ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్బోధించారు. త్వరలో నిర్వహించనున్న కాన్వకేషన్‌లో నిష్ణాతులైన వారికి గౌరవ డాక్టరేట్‌ను ఇవ్వాల్సి ఉంటుందని, ఆ జాబితాను సంసిద్ధం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. బంగారు పతక దాతలను గుర్తించి వారి ద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో స్కాలర్ల హాజరు తప్పనిసరి అన్నారు. నాణ్యమైన రీసెర్చ్ పేపర్లను ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితమయ్యేలా వారిని సమాయత్తం చేయాలన్నారు. రీసెర్చ్ మెథడాలజీ, పరిశోధన పద్ధతులు ప్రతిస్కాలర్ తెలుసుకోవాల్సిందేనని చెప్పారు. స్వయం కోర్సులలో వారు ప్రవేశాలు పొందేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పీజీ అడ్మిషన్లు కోసం కార్యచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలని పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం ప్రచారాలను నిర్వహించాలని సూచించారు. తక్షణ స్పాట్ అడ్మిషన్లలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. అనంతరం నిర్వహించిన ప్రధానమంత్రి ఉచ్ఛరత శిక్షా అభియాన్ సమావేశంలో పలు సూచనలిస్తూ ఇందులో ఉన్న సభ్యులందరూ మార్చి 31లోపు వర్క్ షాపులు, సెమినార్లు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, అన్ని శాఖల అధిపతులు, సమన్వయకర్తలు, పి.ఎం.ఉషా ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో ఉన్న పంటలు మునకకు గురయ్యే ప్రమాదముందని రైతులు నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయధికారి చంద్రనాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోత దశలో ఉన్న వరి, మినుము పంటలకు గింజలు మొలకలు వచ్చి పంట నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 15 మండలాల్లో పంట నష్ట ప్రాథమిక నివేదికలు మండల వ్యవసాయ అధికారి నుంచి పొందామన్నారు. పంట నష్ట ప్రాథమిక నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని పేర్కొన్నారు.

ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.చెన్నరాయుడు కుటుంబానికి ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుంచి ఈ మొత్తాన్ని అందించారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.చెన్నరాయుడు సతీమణి టి.సుగుణమ్మకు చెక్కును పంపిణీ చేశారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అదనపు ఎస్‌పి బి.రమణయ్య, ఎఆర్‌డిఎస్‌పి నాగేశ్వరరావు, ఎఒ కె.వెంకటరమణ, డిపిఒ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

అష్ఫాకుల్లాఖాన్ స్ఫూర్తితో

విభజన హామీల సాధన కోసం పోరాడుదాం

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి వీరమరణం పొందిన అష్ఫాఖుల్లాఖాన్ స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం పోరాడదామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. బుధవారం అష్ఫాకుల్లాఖాన్ జయంతిని పురస్కరించుకుని కడప నగరంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అష్ఫాకుల్లాఖాన్ 1900 సంవత్సరంలో అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్‌లో జన్మించారన్నారు. చిన్నతనం నుండే దేశంపై అమితమైన ప్రేమతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటంలో భాగస్వామ్యం అయ్యాడు అన్నారు. స్నేహానికి ప్రతీకగా స్వతంత్ర్య సమర యోధుడు రాంప్రసాద్ బిస్మాల్‌తో కలిసి, కుల, మతాల ఐక్యత కోసం స్వతంత్ర్య పోరాటంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో వీరిరువురు ప్రత్యేకం అన్నారు. నేడు అటువంటి త్యాగమూర్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి స్వాతంత్ర్య సమర యోధులను మరచిందన్నారు. విభజన హామీలు అమలు పరచడంలో కేంద్రం పూర్తిగా విఫలం చెందిందని పేర్కొన్నారు. మోదీ కర్నూలుకు వచ్చిన సందర్భంలో కడప ఉక్కు పైన కానీ, రాయలసీమకు ప్యాకేజీ విషయం కానీ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ విషయం కానీ, రాష్ట్రానికి హోదా విషయంలో కానీ ఒక్కటి మాట్లాడకుండా వెళ్లిపోయారని పేర్కొన్నారు. కనీసం బిజెపి రాయలసీమ డిక్లరేషన్ పై కూడా నోరు మెదపలేదన్నారు. రాయలసీమ యువత ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారని, అది పాలకులకు కనబడలేదా అన్నారు. కడప ఉక్కు వస్తే వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కడప ఉక్కు ఏర్పాటు దిశగా కేంద్రం ఎందుకు అడుగులు వెయ్యలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటి సాధనకోసం ఎటువంటి కృషి జరగలేదు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం పోరాడదామని, యువత కలిసే రావాలని యువతకు పిలుపునిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గండి. సునీల్, ఏడుకొండలు, దినకర్, నితీష్ కుమార్, పవన్, చందు యాదవ్, చరణ్, రోహిత్, వెంకటేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

అష్ఫాకుల్లాఖాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

నేడు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు గురువారం సెలవు ప్రకటించినట్లు డిఇఒ షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపవిద్యాధికారులు, ఎంఇఒలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

రితీష్‌రెడ్డి నాయకత్వం అవసరం

ప్రజాశక్తి-కలసపాడు : బద్వేలు టిడిపి అంటే వీరారెడ్డి కుటుంబమని, రితీష్‌రెడ్డి నాయకత్వం చాలా అవసరమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం వారు స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యువతకు ప్రాధాన్యం ఇచ్చే యువనేత రితీష్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం బద్వేలు యువతకు వరమని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కలిసి మెలిసి పనిచేస్తున్నారని నాయకులు మన్యం మల్లికార్జున రెడ్డి తెలిపారు. పార్టీకి వెన్ను పోటు పొడిచి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారకులైన కొందరు చేసే ప్రచారం నమ్మరాదని సూచించారు. రితీష్‌రెడ్డి వెంట నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఉంటారని చెప్పారు. సమావేశంలో వినోద్‌రెడ్డి, సురభాస్కర్‌రెడ్డి, గుడిమే వెంగయ్య, చిలమాల గంగయ్య, పాల్గొన్నారు.

గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్

ప్రజాశక్తి- కడప అర్బన్ : గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ అని బహుజన టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మేకల శివార్జన పేర్కొన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో కొమురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున మాట్లాడుతూ ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక అసఫ్ జహీ రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన గిరిజన ఉద్యమ నాయకుడు అని పేర్కొన్నారు. ఆయన సాగించిన పోరాటాలు గిరిజనులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. . ఇప్పటికీ గిరిజనులకు అన్యాయాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. రాయలసీమలో గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ, అసెంబ్లీ సీట్లు కేటాయించాలన్నారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి న్యాయం చేయాలన్నారు. గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.రాజబాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కట్టా గంగాధర్, జిల్లా కార్యదర్శి ఈ. సురేంద్ర, ఎస్. గంగాధర్, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ నాయకులు నాసారి నాగేంద్రప్రసాద్, పి.వసంత, నాగసారం లలిత పాల్గొన్నారు.

కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేకల శివార్జన

మాట్లాడుతున్న ఎస్ఐ చిన్న పెద్దయ్య

నేరాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు

బాలికలు సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ చిన్న పెద్దయ్య సూచించారు. స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్ అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలిన్నారు. వాట్సాప్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లో ఎక్కువగా అపరిచితులతో మాట్లాడకూడదన్నారు. ప్రస్తుత కౌమార దశలో చదువు మీద మాత్రమే ధ్యాస ఉంచాలన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం జీవితాలు నాశనం చేసుకోకూడదన్నారు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మాటలను గౌరవించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇస్మాయిల్

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా టంగుటూరి ఇస్మాయిల్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఆ మేరకు బుధవారం ఆదే శాలిచ్చింది. పార్టీ కార్యక్రమాల్లో రాజాతోటకు చెందిన టంగుటూరి ఇస్మాయిల్ చురుగ్గా పాల్గొనేవారు. పార్టీకి పని చేసిన యువతకు గుర్తించి పార్టీ పదవులు ఇవ్వడం సంతోషంగా ఉందని ఇస్మాయిల్ తెలిపారు. పదవికి వన్నె తేవడంతోపాటు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తానని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీం ద్రనాథ్‌రెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మహమ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల విషయంలో మాట తప్పిన ప్రభుత్వం

ప్రజాశక్తి - వేంపల్లె

ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పి, మడమ తిప్పిందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యోగస్తులకు అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించాయన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మెరుగైన పిఆర్సీ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తామని చెప్పి ఇంత వరకు ప్రకటించలేదన్నారు. నాలుగు డిఏలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రావాల్సిన బకాయిలు చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు. టిడిపి కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చి 16 నెలలైందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయిందని తులసిరెడ్డి తెలిపారు. పేదలకు సైతం ప్రాణాంతకమైన రోగాలకు కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సదుద్దేశంతో 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్‌టియు మండల అధ్యక్షుడిగా ఈశ్వరయ్య

ప్రజాశక్తి - దువ్వూరు

రాష్ట్రోపాధ్యాయ సంఘం దువ్వూరు మండల అధ్యక్షుడిగా పి.ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. మైదుకూరు రీజియన్ సమావేశాన్ని బుధవారం మైదుకూరు శ్రీలక్ష్మీ చెన్నకేశవ కల్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వూరు ప్రధాన కార్యదర్శిగా పి.రవికుమార్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా టి.మురళీకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఖైజర్, గౌరవ అధ్యక్షులుగా సి.వీరారెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటేశ్వర బాబు, రామయ్య, నాగేంద్ర, నాగరాజు, రమేష్ బాబు నియమితులయ్యారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగంగిరెడ్డి, రమణారెడ్డి, స్టేట్ కౌన్సిలర్ పాలకొండయ్య, రీజయన్ కన్వీనర్ రాజు పాల్గొన్నారు.



విశ్రాంతి ఉద్యోగుల నూతన కార్యవర్గం

విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం జిల్లాఎన్నికల అధికారి జె. రాధాకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి ఎన్. నగేష్, జిల్లా కార్యవర్గం సమక్షంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎద్దుల రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కత్తి బ్రహ్మయ్య, కోశాధికారిగా గంగన్న, గౌరవ సలహాదారుగా గడి పుల్లంరాజు , ఎస్ ధనుంజయ్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గంజికుంట పుల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగసాని రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులుగా చెప్పలి వెంకటేశ్వర్లు, ఆనందరావు, లక్ష్మిరెడ్డి, ప్రసాద్, రామసుబ్బయ్య, ఎస్ఎస్ రాణి, రాఘవరెడ్డి, ముల్లపాటి పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శులుగా చెన్నారాయుడు, వాక రామయ్య, హేమలత, గ్రేసెస్, లక్ష్మీ, నరసయ్య, తిమ్మయ్య, జమాలుద్దీన్, ఉప కోశాధికారిగా శ్రీరాములు, ఈసీ మెంబర్లుగా బాల ఓబులయ్య, సరస్వతమ్మ, సుబ్బరాయుడు ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని బద్వేల్ యూనిట్ వారు ఘనంగా సత్కరించారు. గతంలో చేసిన సేవా కార్యక్రమాలే కాకుండా మరిన్ని కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని కార్యవర్గానికి తెలిపారు.ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు

చేతి వృత్తిదారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

బద్వేలు : చేతి వృత్తిదారులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రజక వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం ఎపి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిపై నవంబర్ 12న నెల్లూరులో నిర్వహించే రాష్ట్ర చైతన్య శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సేవా వృత్తులుగా ఉన్న వృత్తిదారులు రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, లాంటి వారికి సామాజిక భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఉత్పత్తి వృత్తులుగా ఉన్న చేనేత, గొర్రెల మేకల, కల్లుగీత, కుమ్మరి, కమ్మరి, మేదర, పిచ్చిగుంట్ల, పూసల, ఉత్పత్తి గుర్తులు వస్తువులు చేసిన వారికి మార్కెట్ సౌకర్యం కల్పిం చాలని తెలిపారు. సమావేశంలో చేతి వృత్తుదారుల సం ఘం బద్వేల్ పట్టణ గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసులు, సంఘం అధ్యక్ష, కార్య దర్శు లు సుబ్బరాయుడు, జి.నాగార్జున, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నాయకులు పద్మ క్షౌరవాయిద్య కళాకారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు, చర్మకారుల సంఘం నాయకులు రాజగోపాల్ పాల్గొన్నారు.

దోమకాటు, దుమ్ము నివారణకు ప్లాస్టిక్ కవర్లు

అరటి గెలలపై రైతు కొమ్ము శివప్రతాప్‌రెడ్డి వినూత్న ఆలోచన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాట్లాడుతున్న రైతు కొమ్ము శివప్రతాప్‌రెడ్డి

సాగులో ఉన్న పంట దోమకాటుకు, దుమ్ముకు గురికాకుండా అరికట్టేందుక రైతు కొమ్ము శివప్రతాప్‌రెడ్డి వినూత్న ఆలోచన చేశారు. ఆ ఆలోచనతో పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన రైతు ప్లాస్టిక్ కవర్లు బయట ప్రాంతాల నుండి తెప్పించి తన తోటలోని 7,500 అరటిచెట్లకు ఉన్న గెలకు గన్ సాయంతో ఏర్పాటు చేయించారు. ఈ కవరు ఒకొక్కటి రూ.6.50పైసలు. ప్లాస్టిక్ కవర్లు అరటి గెలలకు వేయడం వల్ల దోమకాటు నివారిం చవచ్చునని, గాలికి దుమ్ము పట్టకుండా అరటి కాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు. గాలికి ఒకదానిపై ఒకటి పడినప్పుడు రాసుకొని కాయకి గార పట్టకుండా ఈ కవర్ ఎంతో మేలు చేస్తుందని శివప్రతాప్‌రెడ్డి వివరించారు. ఖర్చు కొద్దిగా ఎక్కువైనప్పటికీ ఈ కవర్లతో ఎంతో మేలు ఉందని తెలిపారు. ఈ కవర్లు దాదాపు రూ.50వేలు ఖర్చు వచ్చిందని తెలిపారు. కవర్లు తొడిగిన కూలి కలిసి మొత్తం తనక రూ.60 వేలపైన ఖర్చు వచ్చిందన్నారు. అరటి గెలలకు తొడిగే గన్ పులివెందుల డిగ్రీ కాలేజీ రోడ్డులో ఒక వెల్డింగ్ షాప్‌లో తయారు చేస్తారని తెలిపారు. దీని ధర రూ.1,500 అన్నారు. గతంలో అరటి గెలలు దెబ్బ తినకుండా ప్లాస్టిక్ సంచులు కట్టేవారిని పేర్కొన్నారు. నేడు కవర్లు వినియోగిస్తున్నారని, ఇది చాలా సులభ పద్ధతి, లాభదాయకమన్నారు. అరటి మొక్కలు ఏపుగా పెరగడం వలన అరటి గెలలకు స్టూళ్లు వేసుకొని కట్టేవారిని కానీ ఇప్పుడు ఈ గన్ తయారు చేయించుకోవడంతో చాలా సులభంగా ఉంద న్నారు. 7,500 గెలలకు రెండున్నర రోజుల్లో ముగ్గురు కూలీలు ఈ కవర్లు అమర్చారన్నారు. ఈ కవర్లు ఏర్పాటు చేయడం వల్ల నాణ్యతగా ఉండడంతో వ్యాపా రస్తులు కొనుగోలు చేసేందుకు సుముఖత చూపుతారని రైతు శివప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.

కోటి సంతకాల సేకరణకు సన్నద్ధం కావాలి

- వైసిపి జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు 'వల్లంబాయి'

ప్రజాశక్తి - జమ్మలమడుగు

హృషికేశవరెడ్డి

కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని ప్రజలకు తెలిపి, వారి నుంచి కోటి సంతకాల సేకరణకు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు సన్నద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి హృషికేశవరెడ్డి కోరారు. బుధవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాలా అసత్యపు హామీలను ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక ఏడాది పాటు ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టిందన్నారు. రైతులకు ఏడాదికి రూ.20,000 ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంతో కలిపి రూ.20,000 ఇస్తామని అనడం, అందులో మళ్లీ మొదటి విడత మాత్రమే ఇచ్చిందన్నారు. రెండో విడత అక్టోబర్ 18న వేస్తామని, 21న వేస్తామని మాట మారుస్తోందని విమర్శించారు. రబీ సీజన్ ప్రారంభమైందన్నారు. ప్రభుత్వం నుండి ఏమైనా వెసులుబాటు లభిస్తుందని రైతులు అనుకుంటే కాలయాపన జరుగుతోందన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామని, దాన్ని కూడా ఇంత వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ లోప భూయిష్టంగా ఉన్నాయన్నారు. తల్లికి వందనం కింద ఇంటర్ చదివే పిల్లలకు ఇప్పటికీ కొంతమందికి జమ కాలేదన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వాన్ని గమనిస్తున్నారన్నారు. వైసిపి ముఖ్య కార్యకర్తలందరూ మన అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన కోటి సంతకాల సేకరణలో భాగస్వాములై విజయవంతం చేయాలని వల్లంబాయి కోరారు.

విద్యుత్ కనెక్షన్ తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి - చాపాడు

పోలీసుల సమక్షంలో విద్యుత్ కనెక్షన్ తొలగిస్తున్న ట్రాన్స్ కో సిబ్బంది(ఇన్‌సెట్)మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి

రాజకీయ కక్షతో, అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనుమతి ఉన్నా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పోలీసులు, ట్రాన్స్ కో అధికారులతో తొలగించడం అన్యాయమని టిఇ పల్లెకు చెందిన వైసిపి నాయకుడు ఎల్. రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరక బుధవారం ఆయన మాట్లాడుతూ టిఇ పల్లె గ్రామంలో తమ తల్లి లింగిరెడ్డి గంగమ్మ పేరుతో సర్వీస్ నెంబర్ 189 వ్యవసాయ మోటర్ కనెక్షన్ ఉందన్నారు. ఈ సర్వీస్ కింద పది ఎకరాల వరి పైరు సాగైందన్నారు. కెసి కెనాల్ కాలువ సంబంధించిన నీటిని పంట పొలాలకు మోటర్ ఉపయోగించి సాగునీరు పొందుతుంటే మంగళవారం విద్యుత్ కనెక్షన్ అన్యాయంగా తొలగించారన్నారు. ట్రాన్స్ కో సిబ్బంది, పోలీసులను బలవంతంగా ఎమ్మెల్యే పంపి కనెక్షన్ తొలగించారన్నారు. రాజోలి ఆనకట్ట నుండి ఆదినిమ్మాయిపల్లి వరకు రైతులు మోటర్లు ఉపయోగించి వ్యవసాయం సాగు చేస్తున్నారన్నారు. తమ పొలానికి ఇరుగుపొరుగున పలువురు రైతులు ఇలాగే కాలువల్లో మోటర్లు ద్వారా వ్యవసాయానికి నీరు వాడుకుంటున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా ఇలాగే కొనసాగుతోందని తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇలా వ్యవసాయం మీద కక్ష సాధింపు ఎవరూ చేపట్టలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేవలం రాజకీయ కక్షతో తమను ఇబ్బంది పెట్టేందుకు ఇలా చేస్తున్నారన్నారు. ట్రాన్స్‌కో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సమావేశాల్లో చెబుతున్న ఎమ్మెల్యే.. తనే బలవంతంగా అధికారిక కనెక్షన్ తొలగించేలా చేయడం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికలకు ముందు టిడిపిలో క్రియాశీలకంగా ఉన్న తాను కొన్ని కారణాలతో పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. ఇది మనసులో పెట్టుకున్న ఎమ్మెల్యే ప్రస్తుతం పొట్ట దశకు వచ్చిన వరి పంటకు నీరు అందకుండా ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించాలని రవిశంకర్‌రెడ్డి కోరుతున్నారు.

సమాజ అవగాహనకు ఎన్ఎస్ఎస్ పునాది

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ స్వర్ణలత

ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : సర్టిఫికేట్లతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - వేంపల్లె

సమాజం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్-ఎస్ పునాది లాంటిదని సర్పంచ్ స్వర్ణలత పేర్కొన్నారు. స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తగేండుపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలత మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఎన్ఎస్ఎస్ ద్వారా నేర్చుకోవచ్చు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి, సమాజ పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రధానో పాధ్యాయురాలు షమీనా భాను సూచించారు. తమ పాఠశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం తోపాటు విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. అనంతరం తగేండుపల్లె గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది సంధ్యకుమారి, వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : శ్రీ షిర్డీ సాయి కళాశాల విద్యార్థులు, అధ్యాప కులు ఎస్. ఉప్పలపాడులో ఎన్ ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధ మాట్లాడుతూ ఉప్పలపాడు హైస్కూల్ ఆవర ణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమాన్ని ఈనెల 28 వరకు కొన సాగి స్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ద్వారక పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడవరోజు బుధవారం తాళ్లమాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జన, నిర్మూలన కార్యక్ర మంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం కళాశాల ప్రాంగణంలో ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ ఎల్. తరుణేంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యను అభ్యసించడమే కాకుండా సామాజిక సేవా దృక్పథాన్ని పెంచు కున్నప్పుడే మంచి నాయకుడు కాగలరని తెలిపారు. అందుకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్స్ మంచి అనుభవాన్నిస్తుందని తెలిపారు. ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ సుబ్బరాయుడు వాలంటీర్స్‌కు సర్టిఫికెట్లను అంద జేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.వెంకటే శ్వర్‌రెడ్డి, అధ్యా పకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 400/2021

Indian Bank, represented by its Branch Manager, Branch office at Gandhi Road, Proddatur. **...Plaintiff**

Vs

1. Manchala Krishna Sravanthi, W/o Bindunath, 34 years, Proprietor of Siri Natural Beauty Parlalel, D.No.3/941, YMR Colony, Proddatur.
2. Jampala Bindunath, S/o Venugopal, 40 years, Business, D.No.3/941, YMR Colony, Proddatur. **...Respondents**

దావా సమను

పై నెంబరు దావాను ప్రతివాదులపైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాలోని ప్రతివాదులు 1&2 అయిన మీరు పై కోర్టులో 28.10.2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గారు కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీ పైన పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 28.10.2025

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి

అడ్వకేట్, ప్రొద్దుటూరు.

సెల్: 9849226642.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE'S COURT : KADAPA

E.P.No.130/2024

IN O.S.No.342/2017

Taluri Pradeep, S/o T. Prabhakar, Aged 39 years, R/at D.No:16/1199-1,Masapet Area, Kadapa City, Y.S.R. (Kadapa) District. **...D.Hr.**

Vs

1) Dara Sreenivasulu, having died his L.R's.
2) D. Vasantha, W/o Late D. Sreenivasulu, Aged about 62 years,
3) D. Amaravathi, D/o Late D. Sreenivasulu, Aged 38 years,
4) D. Sudheer, S/o Late D. Sreenivasulu, Aged about 36 years,
5) D. Ganesh, S/o Late D. Sreenivasulu, Aged about 34 years,

All are R/at D.No.16/668- 1, Sidhout Road, Masapet Area, Kadapa City, Y.S.R. (Kadapa) District & another. **...J.Drs.**

పత్రికా ముఖంగా J.Drs No.2 to 5నకు సమన్లు

పై డిక్రీ హోల్డర్ తన డిక్రీ బుకే వసూలు నిమిత్తము పై J.Drs పైన E.P. దాఖలు చేసియున్నారు. పై J.Dr No.2 కు భర్త, J.Drs No.3 to No.5 కు తండ్రి లేట్ దార శ్రీనివాసులు గారి Earned Leave Amount ఇంతకు మునుపే O.S.No.342/2017 in I.A.No.1105/2017 attachment అయ్యివుంది. పై Amount Send for చెయ్యమని ప్రస్తుతం E.P. వెయ్యడం జరిగింది. పై E.P.లో పైన తెలిపిన J.Drs పైన కనపరచిన కోర్టు యందు హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. కావున సదరు 27.11.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు అందరూ స్వయంగా గానీ, వకీలు ద్వారా కాని హాజరై అందరి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసును తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

జి.త్రివిక్రమ్ సింగ్

అడ్వకేట్, కడప.

సెల్: 9866790979.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు కడప AT ప్రొద్దుటూరు

I.A.No. 110/2025 O.S.No.35/2012

1. వి.రామసుబ్బమ్మ (పోతి వారసులు)
2.పి.రామసుబ్బారెడ్డి, S/o పి.సుబ్బిరెడ్డి, హిందూ, 68 సం॥లు, D.No.1003 న్యూకాలనీ, యర్రగుంట్ల మం॥, కడప జిల్లా & వగైరాలు. **...పిటిషనర్లు/వాదులు**

Vs

7. ఎమ్.ఈశ్వరమ్మ, W/o చెన్నారెడ్డి, 60 సం॥లు, ఏరువాపాలెం గ్రా॥, రాజుపాలెం మం॥, కడప జిల్లా.
9. పి.మాధవి, W/o లేటు నరసింహారెడ్డి, 55 సం॥లు, వెలివలి గ్రా॥, రాజుపాలెం మం॥, కడప జిల్లా.
12. పి.లక్ష్మి హర్షవర్ధన్ రెడ్డి, S/o లేటు నరసింహారెడ్డి, 30 సం॥, వెలివలి గ్రా॥, రాజుపాలెం మం॥, కడప జిల్లా.
13. డి. రామసుబ్బారెడ్డి, S/o చిన్న పుల్లారెడ్డి, హిందూ, 60 సం॥లు, శాస్త్రినగర్, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
14. ఎ.రాజగోపాల్ రెడ్డి, S/o గురివిరెడ్డి, 65 సం॥లు, శెట్టివారిపల్లె గ్రా॥, మైదుకూరు మం॥, కడప జిల్లా.
15. సి.క్రిష్ణ, S/o చిన్నప్పాప్ప, 65 సం॥లు, ఆర్‌టిపిపి, కలమల్ల, ఎర్రగుంట్ల మం॥, కడప జిల్లా.
16. జి.సుబ్రమణ్యం, S/o లక్షుమయ్య, డోర్‌నెం.8/190, శ్రీరాములపేట, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
17. జి.వెంకటరమణ, S/o దుర్గయ్య, 67 సం॥లు, జనకల గ్రా॥, కదిరి మం॥, అనంతపురం జిల్లా.
18. పి.వసంతి, W/o సత్యనారాయణ, 65 సం॥లు, అమ్మవారిశాల వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
19. బి. శ్రీనివాసులు, S/o వెంకట రెడ్డి, 67 సం॥లు, సుబ్బిరెడ్డి కొట్టాల వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

...7,9,12 to 19 రెస్పాండెంట్లు/7,9,12 to 19 ప్రతివాదులు

నోటీసు

పై నెంబరు పిటిషన్‌ను దావాలో మిమ్ములను ప్రతివాదులుగా చేర్చకోరుచు దాఖలుచ ఏసి వుంటున్నారు. అట్టి పిటిషన్‌లో మీరు హాజరగుటకు గాను 30.10.2025వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షములో ఎక్స్‌పార్టీగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 30.10.2025

//By Order of the Court//

G.SRINIVASULU, B.Com., B.L., Advocate PRODDATUR

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు నిర్మల

హ్యాండ్‌బాల్ పోటీల్లో రాణించిన గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మండల పరిధిలోని వనిపెంట గురుకుల పాఠశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు నిర్మల తెలిపారు. ఈనెల 19న నెల్లూరు జిల్లా కావలిలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన 9,10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. 9వ తరగతికి చెందిన హిమబిందు, దివ్యస్నేహ, అమిరున్, 10వ తరగతికి చెందిన కుసుమ, అపూర్వ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా పిఈటి శైలజ, విద్యార్థులను అభినందించారు.

యామవరంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ముద్దనూరు

యామవరం సచివాలయంలో నూతన ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు బుధవారం ఎంపిడిఒ రాధాకృష్ణవేణి తెలిపారు. ప్రజలు, విద్యార్థులకు ఆధార్ కోసం ఇబ్బందులు పడకుండా కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. యామవరం గ్రామ పంచాయతీ, సచివాలయం పరిధిలోని ప్రజలు, విద్యార్థులు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

పశు వైద్యులపై సమగ్ర విచారణ చేయించాలి

ప్రజాశక్తి - బద్వేలు

మాట్లాడుతున్న ముడియం చిన్ని

మండలంలోని చెన్నకేశంపల్లె తిరు వెంగళపురం పశువైద్యశాలలో పని చేస్తున్న డాక్టర్లు లక్ష్మీ నరసయ్య, పవన్ కుమార్‌పై సమగ్ర విచారణ చేయించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, దళిత ప్రజా సంఘాలు నాయకులు బి .కశవయ్య పి నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బద్వేల్ పట్టణంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం వెటర్నరీ అధికారులు కడప నుంచి వచ్చి గ్రామాలలో తిరిగి విచారించకుండా డాక్టర్లకు అనుకూలమైనటువంటి వారికి బర్రెలకు, గొర్రెలకు, మేకలకు లోన్లు ఇప్పిస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. నాలుగు నెలల పాటు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసివేసి ఎక్కడికి పోయారని డాక్టర్లను అడుగుతున్నామని చెప్పారు. సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రిలో విధులు నిర్వహించేటట్లు చూడాలని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కిందట డాక్టర్లు సక్రమంగా విధులకు వచ్చేవారు కాదని, ఇప్పుడు పని చేస్తున్నటువంటి వైద్యులు కూడా మధ్యాహ్నం వరకు ఆస్పత్రిలో ఉండి తర్వాత ఇళ్లకు వెళ్లిపోతున్నారని వాపోయారు. ఈ విషయంపై జెడి పూర్తి స్థాయిలో విచారించకపోవడంతో దారుణమని పేర్కొన్నారు. ఒక జిల్లా అధికారి ఆర్జిదారుడి వద్దకు వెళ్లి విచారించకుండా బహిరంగ విచారణ చేయించడం, డాక్టర్లు చెప్పినటువంటి మాటలు విని వారిని వెనకేసుకొరావడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. తక్షణమే కలెక్టర్ విచారణ చేయించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

మద్యం సేవిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

క్లబ్‌ల్లో పేకాట, మద్యం సేవిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్‌పి మురళీనాయక్ హెచ్చరించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు బుధవారం ఆయన పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న క్లబ్బును, గర్ల్స్ హైస్కూల్ సమీపంలో ఉన్న క్లబ్బును సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి క్లబ్బులో ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

క్లబ్బును తనిఖీ చేస్తున్న డిఎస్‌పి మురళీనాయక్

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 44 /2025

1.Chandragiri Venkata Subbaiah S/O. Venkatesu, aged about 45 years Mason, residing at Kothur Village of Pendlimarry Mandal, Kadapa YSR District. **...Petitioner/Debtor**

Vs

1.Sodinapalle Sankar Reddy S/o.Chinna Subba Reddy, 30 Years, Cultivation.
2.Akula Ankaiah S/o. Papaiah, aged about 65 yeas, Cultivation.
3.Madapuru china Polaiah S/o. Polaiah, aged about 50 years, Driver.
4.Palakolana Sankar reddy S/o. Veera Reddy, 46 years Cultivation.
5.Vadla Ramachandraiah S/o. Ramachandraiah, aged 65 years Cultivation.
6. Vemula Suman S/o. Obaiah, aged about 30 years, Mason
7. Chandragiri Venkata Ramana S/o. Venkataiah. aged about 30 years Mason
8. Nandyala Lakshmi Devi W/o. Nagendra, aged about 35 years, cooli
9. Chandragiri Gangamma W/o. Subbaiah. Aged about 50 years, cooli.
10.Oruganti Brahmaiah S/o.Seshaiah, aged about 50 years, Sheeper.
11.Oruganti Gurraiah S/o.Gurraiah, aged about 45 years, Mason
12.Menta Nagaraju S/o. Narasimhulu. Aged about 45 years, business.
13.Vaki Subbarayudu S/o. Subba Rao, aged about 46 years, driver.
14.Chittiboyina Ramasubbaiah S/o. Subbaiah.50 years, cultivation.
15.Chandrigiri Chinna Subbaiah S/o.Chinna Ganaiah @ Gangaiah, 43 years, Mason.
16.Sodinapalle Chinna Subba Reddy S/o. Subba Reddy, 56 years Cultivation.
17.Vallepu Venkata Subbaiah S/o. Narasaiah, 38 years Mason
18.Sodinapalle Chenchusubba Reddy S/o. Subbareddy, 65 years culltivtion
19.Gaddam Chinna Gangaiah S/o.G.Gangaiah,55 yearrs, cultivation.
20.Orshu Venkata Subbamma W/o.O.Venkata Subbaiah.40 years, cooli.
21.Bathala Sudhakar S/o. B.Nagaraju, aged about 35 years, Mason.
22.Ambavaram Sudhakar Reddy S/o.A.Subba Ramireddy,30years,cultivation
S.No.1 to 22 all are residents of Kamalakur Villa ge and post Atlur Mandal, Kadapa YSR District.
23.Oruganti Ramaiah S/o.Papaiah, aged about 46 years, Driver, Ankalamma colony, Gopavaram Mandal, Kadapa YSR District.
24.Chatla Jayaraju S/o.Chinna Subbaiah, aged about 55 years, cultivation Dinnemeedapalli village, Manyamvari palle post, Atlur Mandal Kadapa YSR District.
25.G.V.Manyam Subba Reddy S/o.Subba Reddy, aged about 55 years, business, Sivaramakrishna Nagar, Siddavattam road, Badvel Mandal Kadapa YSR District.
26.Chandragiri Subbamma W/o. Venkataiah, aged about 55 years, cooli, Sivaramanagar, Gopavara m Post and Mandal, Kadapa YSR District.
27.Bayanaboyina Obulesu S/o.Obulesu, aged about 45 years, Mahammadayapalli, Atlur Mandal, Kadapa District.
28.Sreeram finance limited, Badvel Mandal, Kadapa YSR District.
29.Chandragiri Subbamma W/o.Narasimhulu, aged about 38 years Cooli, Valasapalem, Kamala kuru post, Atlur Mandal, Kadapa YSR District.
30.Palleti Venkata Subba Reddy S/o.Late Venkata Reddy Aged about 70 years, Retired lecturer, residing in Plot No.312 Jayapadma Apartments, Kadapa Town and District.
31.T.Rami Reddy S/o.Sarath Kumar Reddy, aged about 40 years Kotahgari reddy palli, Pendli marry Mandal, Via Vempalli. Kadapa District..

...Respondents

GENERAL PUBLIC NOTICE

The above named petitioner/Debtor filed the above I.P.No. 44/2025 against the respondents to declare him as an insolvent and to discharge him from A schedule liabilities and also for other reliefs. If the respondents or any other persons are having objections appear before the above named Court on 27.10.2025 at about 10.30 A.M. either in person or through your authorized cunsel. Failing which the matter will be decided as exparte.

N. MUNIKUMAR REDDY
Advocate
KADAPA.